# ప్రజలకు బాకీ పడ్డ హామీలు అమలు చేయాలి

**ఆరు గ్యారెంటీ లు గోవిందా.. గోవిందా..**
**గోవిందా కాంగ్రెస్ గోవిందా**
**దొంగ కాంగ్రెస్ ... దోపిడీ రాజ్యం**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గం వెయ్యి రోజుల ముప్పై మూడు నెలల కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు అమలు కానీ విషయం సందర్భంగా మాజీ సీఎం కెసిఆర్ పిలుపు మేరకు జగదేవపూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మ టెంపుల్ నుండి బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రజలకు బాకీ ఉన్న అంశాలను ప్రజలకు బాకీ కార్డులు చూపిస్తూ మహిళలకు నెలకు రూ.2500 హామీ 33 నెలలకు రూపాయలు 82 వేల ఐదు వందల బాకీ, వృద్ధులకు బీడీ కార్మికులకు పెన్షన్ నేలకు రూపాయలు నాలుగువేల హామీ 33 నెలలకు రూపాయలు 66000 బాకీ దివ్యాంగులకు పెన్షన్ నెలకు రూపాయలు 6000 ఇస్తామని హామీ ఇచ్చి 33 నెలలకు 66000 హామీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ విద్యార్థులకు స్కూటీ బాకీ ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ విద్యార్థులకు 12 వేల కోట్లు బాకీ కాంగ్రెస్ బాకీ పడిందని దొంగ హామీలతో ఎన్నికల గ్యారెంటీ ఎన్నికల కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు చెల్లించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాజీ కోఆప్షన్ మెంబర్స్ సయ్యద్ ఇక్బాల్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్ పి ఎస్ ఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు రాచామల్ల ఎల్లేష్ ఆలేటి కవితలు లోలాకర్ రెడ్డి జుర్రు వెంకటేష్ పరమేశ్వర్ క్యాసారం కుమార్ ముత్యం ఉప సర్పంచులు మచ్చ గణేష్ కంచర్ల స్వామి ఎర్రోళ్ల నరేష్ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య చంద్రం కుమార్, ఇస్మాయిల్ మచ్చ బాబు రొయ్యల కొంపల్లి మహేష్ పుల్లూరి వెంకటేశం కరుణాకర్ దండే భాస్కర్ అలీమ్ ఐల్లయ్య శ్రీనివాస్ రెడ్డి సురేష్ చారి చెక్కల నరేష్ గడ్డం కనకయ్య బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ శర్మ ఉద్యోగ విరమణ సభలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**ముఖ్యతిథిగా అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



జగదేవపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిగడపలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఆదసు పల్లి మధుసూదన్ శర్మ ఉద్యోగ విరమణ అభినందన సభకు ముఖ్యఅతిథిగా అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి హాజరైయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వచ్చిన ఆరు నెలల లోపు మెరుగైన పిఆర్సి అమలు చేస్తామని సిపిఎస్ రద్దు చేస్తామని ఈ ప్రభుత్వం మేనిఫెస్టోలో వాగ్దానం చేసిందని ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మాత్రమే నిలబెట్టుకోవాలని మేము అడుగుతున్నామని నెంబర్ 1 నాడు యాభై వేల మందితో ఇందిరా పార్కులో ధర్నా నిర్వహించామని త్వరలోనే మంచి పిఆర్సి ఇచ్చి సిపిఎస్ రద్దు చేయకుంటే ఉద్యమాన్ని ఇంకా ఉధృత పరుస్తామని అన్నారు సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు తెలుగు పండితుడు మధుసూదన్ శర్మ నేటి ఉపాధ్యాయులకు ఆదర్శమని పాఠశాలలో 16 సంవత్సరాలు పనిచేసి ఈ ప్రాంత విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశాడని ఇంత పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి రావడం మధుసూదన శర్మ సేవలు సూచిస్తున్నాయని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన పి ఆర్ టి యు టి ఎస్ అధికార ప్రతినిధి వంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలకు పైగా సమాజానికి విద్యారంగం ద్వారా విశేష సేవలు అందించిన మధుసూదన శర్మ సేవలు అభినందనీయమని

ఉద్యోగుల బెనిఫిట్స్ అన్ని నెల రోజుల లోపల చెల్లించాలని ప్రభుత్వాన్ని వంగ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టు పి ఆర్ టి యు అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి రాష్ట్ర పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి పిఆర్టియు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిఆర్టియు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ పత్రిక సంపాదక వర్గ సభ్యులు పిన్నింటి రామకృష్ణారెడ్డి మండల విద్యాధికారి సైదులు పిఆర్టియు జగదేవపూర్ మండల శాఖ అధ్యక్షులు చిలుకూరు వెంకటరామిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నాయక్ అసోసియేట్ అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి కే ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు ఎండి రహీం సుగుణాకర్ ఉపాధ్యాయులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే

**దశదిన కర్మలో పాల్గొని పరామర్శ.. రూ.10 వేల ఆర్థిక సాయం**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్,:**



సెప్టెంబర్ 3: అనారోగ్యంతో మృతి చెందిన విలేకరి గుల్ల దస్తయ్య భార్య గుల్ల లక్ష్మి కుటుంబానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అండగా నిలిచారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి ఆయన హాజరై మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం దస్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటునందించేందుకు జర్నలిస్టుల తరఫున రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కొప్పుల మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులను కోల్పోయిన సమయంలో వారి బాధను పంచుకోవడం మానవతా బాధ్యత అన్నారు. గుల్ల లక్ష్మి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. దస్తయ్య కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి,మాజీ గాదిర్యాల్ సర్పంచ్ పి.వెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బి.గోపాల్, రాజేశ్వర్ , తిరుమలరెడ్డి, బి రాజు, దోమ వెంకటేష్, పలువురు పార్టీ నాయకులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న బిట్టుపల్లి గ్రామ రోడ్డు

## చిన్న వర్షానికే రోడ్డుపై భారీగా నిలిచిన వర్షపు నీరు పట్టించుకోని అధికారులు

**అగ్నిధార న్యూస్ మంథని :**




చిన్నపాటి వర్షానికే బిట్టుపల్లి గ్రామంలోని ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. వర్షపు నీరు రోడ్డుపై భారీగా నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు వాపోతున్నారు.రోడ్డుపై రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకల్లో అవస్థలు పడుతున్నారు.

**అధికారులపై స్థానికుల ఆగ్రహం :**

సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై వర్షపు నీరు నిలవకుండా సరైన డ్రైనేజీ నిర్మించి, రహదారిని అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బిట్టుపల్లి గ్రామ రహదారిపై నిలిచే వర్షపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**ఎంపిడిఓ శ్రీజ వివరణ :**

బిట్టుపల్లి గ్రామంలోని రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం కోసం బిట్టుపల్లి గ్రామ సెక్రెటరీ, సర్పంచ్ తో కలిసి గ్రామాన్ని సందర్శించి ప్రణాళికలను రూపొందిస్తాం అని తెలిపారు. ప్రస్తుతం గ్రామ పంచాయితీ సిబ్బందితో రోడ్లపై నిల్వ ఉన్న నీటిని తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



**వట్టిపల్లిలో ఉచితంగా పండ్ల, అటవీ మొక్కల పంపిణీ**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పండ్ల తోటల పెంపకం ద్వారా సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఈరోజు వట్టిపల్లి గ్రామంలో ఉచితంగా మొక్కల పంపిణీ మరియు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మారి సంస్థ ఆధ్వర్యంలో, సే ట్రీస్ బ్లూ యెండర్ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా 20 మంది రైతులకు సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసుకునేందుకు ఉచితంగా మామిడి, కొబ్బరి వంటి ఫలసాయాన్ని ఇచ్చే మొక్కలతో పాటు, భవిష్యత్తులో అధిక ఆదాయాన్నిచ్చే ఎర్రచందనం, మహాగని మొక్కలను పంపిణీ చేసి, భూముల్లో నాటడం జరిగింది. పండ్ల తోటల పెంపకం ద్వారా రైతులకు సుదీర్ఘకాలంలో స్థిరమైన రాబడి లభిస్తుందని, పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి సారవంతం అవుతుందని అధికారులు మారి సంస్థ ప్రతినిధులు తెలిపారు. పంపిణీ చేసిన మొక్కలను సక్రమంగా కాపాడుకుంటూ ఆర్థికంగా ఎదగాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాజెక్టు మేనేజర్ గాండ్ల రాజు, జగదేవ్‌పూర్ మేనేజర్ రాగుల రాజేందర్ మారి టీమ్ సభ్యులు టప్పెట్ల కర్ణాకర్, రాచకొండ బాలకృష్ణ,పండుగ వెంకటేష్,నిమ్మల రాజు,మౌనిక, మహేశ్వరి,రవళి,రమాదేవి,శ్రీధర్,రమేష్ లు సే ట్రీస్' ప్రతినిధులు నారాయణ, శుభాన్ 'బ్లూ యెండర్' టీమ్ సభ్యులు ప్రియం, ప్రసాద్ జగదేవ్‌పూర్ ఏ వో వసంతరావు, స్థానిక ఏఈఓ కృష్ణమూర్తి. వట్టిపల్లి ఉపసర్పంచ్ నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ సహాయనిది నిరుపేదలకు వరం





**సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకి వరమని కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి అన్నారు. వర్గల్ మండలశీ మాదారం గ్రామానికి చెందిన ఎల్క మల్లేశం గత 6 నెలల క్రితం అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందగా గురువారం ఎల్క మల్లేశంకి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60,000 రూపాయల చెక్కును సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి అందచేశారు.ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత ధ్యేయమని,సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ముఖ్యంగా రైతులు,విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్గల్ మండల్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మట్ట సాయికుమార్,కాంగ్రెస్ నాయకులు నందకుమార్,రాజు,నితిన్ రెడ్డి,నర్సింలు,సుధాకర్ తదితరులు ఉన్నారు.

## నేటి బిఆర్ఎస్ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్/గండీడ్:**

నేడు మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి గేట్ లోని ఉమ్మడి గండేడ్ మండల బి ఆర్ఎస్ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మహమ్మదాబాద్ గండేడ్ మండలాధ్యక్షులు దిడ్డికాడి గోపాల్ ఎస్టీఆర్ పెంట్యా నాయక్ తెలిపారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో విధ్వంసం చేసిన వ్యవసాయం అలాగే అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజల ను మోసం చేసి 6 గ్యారంటీల అమలు ఎక్కడ అంటూ నిలదీస్తూ నిరసన ర్యాలీ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరుకానున్నారని ఉమ్మడి గండీడ్ మండల బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా హక్కుల పరిరక్షణకు రామనాధం సేవలు చిరస్మరణీయం

**ప్రజాసంఘాల నాయకులు కే విశ్వనాథ్,, రైతు సంఘం మల్లన్న డాక్టర్ దుర్గం నగేష్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**

ప్రజా హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన కామ్రేడ్ డా. రామనాధం సేవలు చిరస్మరణీయమని ప్రజా సంఘాల నాయకులు కే విశ్వనాథ్,, ముడిమడుగుల మల్లన్న, డాక్టర్ దుర్గం నగేష్ అన్నారు. డా. రామనాధం వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో సంతాప సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలు వేసి జోహార్లు, నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ.. పౌర హక్కులు, ప్రజాస్వామ్య విలువలు, జీవించే హక్కు కోసం డా. రామనాధం నిర్భయంగా పోరాడారని గుర్తుచేశారు. 1985 సెప్టెంబరు 3న ఆయన హత్యకు గురైన ఘటన తెలంగాణలో ప్రజా ఉద్యమాలు, పౌర హక్కుల పరిరక్షణపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. రామనాధం హత్యతో వరంగల్‌లో ప్రశ్నించే గొంతులు, సాహిత్య, సాంస్కృతిక ఉద్యమాలు కొంతకాలం స్తబ్ధతకు గురయ్యాయని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించడంతోపాటు భావ ప్రకటనా స్వేచ్ఛ, వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అణచివేత, అన్యాయం, అసమానతలకు వ్యతిరేకంగా రామనాధం సాగించిన పోరాట స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను



అణచివేయడం కాకుండా ప్రజల హక్కులను పరిరక్షించే విధంగా పాలన సాగాలని కోరారు. డా, రామనాధం ఆశయాల సాధనకే నిజమైన నివాళి సామాజిక న్యాయం, పౌర హక్కులు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రామనాధం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్, అఖిల భారత రైతుకూలీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎల్. భీమన్న, ఐఎఫ్‌టీయూ నాయకుడు దేవన్న, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు నోటీసులు.. ధ్రువీకరణ పత్రాలతో హాజరు

**అగ్నిధార న్యూస్ కమాన్‌పూర్**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వివరాల్లో పొంతన లేని లేదా తప్పుడు పొంతన ఉన్నట్లు గుర్తించిన కొంతమంది ఓటర్లకు అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న కమాన్‌పూర్ ఓటర్లు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించుకున్నారు.సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధ్రువీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సూచనలు అందిస్తూ, పత్రాల పరిశీలనలో అధికారులు సహకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



స్రవంతి, పంచాయతీ కార్యదర్శి రాము, ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు పంజా సాయిరాం, పచ్చునూరి రాజ్ కుమార్, మెరుగు కుమార్, గోడిశెల లింగస్వామి,రెవెన్యూ



జూనియర్ అసిస్టెంట్ కిరణ్, బీఎల్‌ఓలు, రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ఓటర్లకు అవసరమైన సహకారం అందించారు.

## శ్రీశ్రీ పోచమ్మ దేవాలయ వార్షికోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామ దేవత శ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 5వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి గురు ప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశన, బుత్విక్రమరణం, ధీక్షాధారణం తదితర కార్యక్రమాలతో పాటు వివిధ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అమ్మవారికి అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్ర హోమం, ఆవాహిత పూజ, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 6వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమై, గణపతి పూజ, ఆవాహిత పూజ, పంచకోశ పూర్యక, ద్రవ్యప్రతిష్ఠ కలశస్థాపన, చండీ హోమం, ఆదివారాంగ హోమం, ధాన్యాధివాసం, మూలమంత్ర హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టనున్నారు.

సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి గురు ప్రార్థన, గణపతి పూజ, ఆవాహిత మండప పూజ, గణస్నానం, నవపాశం, శతాభిషేకం, నవగ్రహ పూజ, పంచలోహ న్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం యంత్ర స్థాపన, మూల దేవి ప్రతిష్ఠ, కలశన్యాసం, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, ధ్వజ బలి, దిక్పాలిక, పంచేత న్యాసం, ఆరాధన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు కార్యనిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సహకరిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. అమ్మవారి వార్షికోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి వైద్య ఖర్చులకు సహాయం

**అందజేసిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన జోగు రామచంద్రయ్య భార్య వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూన్న విషయం పడకల్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి వారింటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి రామచంద్రయ్య 5000 రూపాయలు ఆర్థిక సహయం చేయడం జరిగింది ఈ సందర్భంగా మనం మాట్లాడుతూ, నిరుపేద కుటుంబలకు అన్ని విధాలుగా అండగా ఉంటారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి బూరిగాళ్ల నరసింహ, జోగు రామచంద్రయ్య, తుళ్ళ తిరుపతి గౌడ్, ఎండి బషీర్, ఎండి గౌస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు



## అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వెల్దండ మండలం సిలోని బావి తాండ నుంచి ఓ హోమిని కారులో అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వాహనాన్ని తనిఖీ చేసిన సమయంలో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే బియ్యంతో పాటు హోమిని కారును కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం లేదా ఇతర మార్గాల్లో విక్రయించడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

## కల్వకుర్తి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వోగా రవిచంద్రారెడ్డి, బదిలీపై సిఐ వెంకట్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌వోగా కె. రవిచంద్రారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై కల్వకుర్తికి వచ్చిన ఆయన నూతన బాధ్యతలు చేపట్టడంతో ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఇప్పటివరకు కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహించిన జె. వెంకట్‌రెడ్డి బదిలీపై షాద్‌నగర్‌కు వెళ్లగా, ఆయన స్థానంలో కె. రవిచంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్‌హెచ్‌వో కె. రవిచంద్రారెడ్డికి ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, పలువురు స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారి వేణుగోపాల్ రెడ్డిని పూల బోకెతో మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ రామచంద్ర రెడ్డి,శాఖాపరమైన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తన పరిధిలో అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని ఆయన పేర్కొన్నారు.



## గ్రామ ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ బాధ్యత



**పోగుల లావణ్య-మహేందర్**

**దోమల నివారణకు చర్యలు చేపట్టిన సర్పంచ్**

**అగ్నిధార న్యూస్ మంథని :**

మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పోగుల లావణ్య-మహేందర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి పూట దోమల నివారణ కొరకు దోమల పొగను వాడ వాడన కొట్టిపించారు. అనంతరం సర్పంచ్ పోగుల లావణ్య-మహేందర్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు , చిన్న పిల్లలు, పెద్దవారు ( వృద్దులు) ఏ ఒక్కరూ కూడా దోమల భారిన పడి ఆనారోగ్యానికి గురికాకుడదనే గ్రామంలోని ప్రతి వాడ వాడలా దోమల పొగ కొట్టిపించటం జరిగిందని అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి గ్రామంలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేరపల్లిలో ఇంకుడు గుంతలను పరిశీలించిన కేంద్ర బృందం...




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను కేంద్ర బృందం ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు, నిర్వహణ తీరుపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగోని సదయ్య, పంచాయతీ కార్యదర్శి సాయిశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ పోల్దసరి రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వరుసగా రెండోసారి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అన్వర్

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**



కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సయ్యద్ సయీద్ అన్వర్ ను మరో మారు అవకాశం దక్కింది. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనదైన శైలిలో ముందుకు పోతున్న సయ్యద్ అన్వర్ సేవలను గుర్తించిన అధిష్టానం వరుసగా రెండోసారి కాంగ్రెస్ పార్టీ పగ్గాలను అప్పగించడం జరిగింది. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

## అక్రమ మద్యం గుట్టు రట్టు



**గుడుంబా నిల్వ ఉంచిన స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు**

**అగ్నిధార న్యూస్ మంథని :**

మంథని పట్టణ శివారులో అక్రమ మద్యం గుట్టు రట్టయింది. గురువారం మంథని సీఐ ఆధ్వర్యంలో గుడుంబా నిల్వ ఉంచిన స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ప్లాస్టిక్ డబ్బాలు, డ్రంబులలో నిల్వ చేసి ఉంచిన 2 వేల లీటర్ల గుడుంబాను గుర్తించిన పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు. మార్కెట్లో అక్రమ మద్యం చలామనిని అడ్డుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## మృతునీ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,మాజీ మండల అధ్యక్షుడు,

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామశీలో భైరపాక లాలయ్య గుండెనొప్పితో మరణించడం జరిగింది. స్థానిక పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డిరుతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 ,వేల రూపాయలు,మాజీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి 4000 వేల రూపాయలు మొత్తం 8 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ పయవుల రమేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్బతి వెంకటయ్య సాకలి ఆంజనేయులు మార్ల శ్రీనివాసులు, మాజీ వార్డ్ సభ్యుడు సోప్పరి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి, సోప్పరి శేఖర్ మాజీ వార్డ్ మెంబర్ గొర్రె ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.సాకలి సత్తయ్య, ఢిల్లీ ఆంజనేయులు, సోప్పరి చిన్న జంగయ్య, గొర్రె కృష్ణయ్య, పబ్బతి స్వామి, భైరపాక భీమయ్య,మేకల శ్రీను, కావలి తిరుపతయ్య,ఢిల్లీ కాజా, మహేష్, భైరపాక ఆంజనేయులు, అనిల్, శ్రీకాంత్, కాంగ్రెస్ యూత్ నాయకుడు వడ్ల చింటూ మస్కూరి జంగిలి,

ఇంకా తదితరులు తండ,నివాసులు పాల్గొన్నారు.

